నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, జూన్ 13: నగరంలో 11 కేవీ విద్యుత్ లైన్‌ల మరమ్మతుల్లో భాగంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు డీ 13 సెక్షన్ పరిధిలోని రాహుల్‌గాంధీ నగర్, షాప్ ఎంప్లాయిస్ కాలనీ, రజకుల కాలనీ, వెంకటేశ్వరకాలనీ, ఆర్టీసీ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు డివ్యూటీ ఈఈ పీహెచ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలి పారు. అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

ఆటోనగర్‌లో ఫీడర్ నిర్మాణంలో భాగంగా ఉదయం 7 నుంచి 10 గంట లకు ఈ క్రింది తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని డీఈ ఖాన్ తెలిపారు. జాకీర్‌హుస్సేన్‌నగర్, మారుతీనగర్, వీరయ్యచౌదరినగర్, రెడ్ల బజారు, కుమ్మరి బజార్ ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందన్నారు.

మిర్చి, పత్తివిత్తనాల బ్లాక్‌మార్కెట్‌పై దృష్టిపెట్టాలి

● అగ్రిజేడీ నున్నా వెంకటేశ్వర్లు

గుంటూరు, జూన్ 13 (ఆంధ్ర జ్యోతి): ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రకాల విత్తనాలకు గుంటూరు కేంద్రంగా ఉంది. ఈ ఏడాది మిర్చి, పత్తి విత్తనాలను వ్యాపారులు ఎక్కువ రేట్లకు అమ్ముతున్నట్లు ఫిర్యాదులొస్తున్నా యని అగ్రి జేడీ నున్నా వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలో బ్లాక్ మార్కెట్‌పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. గుంటూరు మండల కార్యాలయం కృషి భవన్‌లో మంగళవారం అగ్రి, ఉద్యానశాఖ, సీడ్‌కార్పొరేషన్ మండల అధి కారులు, ఏడీలతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. సమావే శంలో ఏడీలు వెంకటరావు, రామకోటేశ్వరి తదితరులు ప్రసంగించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

జిల్లాలో అర్హులైన కౌలురైతులకు గుర్తింపుకార్డులివ్వాలని అగ్రికమిషనర్ సీహెచ్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర కార్యాలయం నుంచి మంగళవారం జిల్లా అధికారులతో కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాం కులు ఇచ్చే వివిధ రాయితీలు కౌలురైతులకు అందటం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ, అగ్రి అధికారులు ఆర్‌బీకేల వారీగా కౌలు రైతు లను గుర్తించాలన్నారు. కార్డులు ఇచ్చిన తరువాత బ్యాంకుల్లో రుణాల పంపిణీ కార్యక్రమాన్ని బ్యాంకర్లతో సమీక్షించాలన్నారు.

కాల్వలు నిర్మించారు.. రోడ్లు మరిచారు...

● శ్రీలక్ష్మీనగర్‌లో సమస్యలతో సహవాసం
● రాళ్లు తేలిన రోడ్లపై నడక నరకయాతన
● ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

గుంటూరు, జూన్ 13: మొనతేలిన రాళ్లు, గుంతలతో రాకపోకలు సాగించాలంటేనే కాలనీవాసులు నరకయాతన పడుతున్నారు. నల్ల పాడు రోడ్డులోని శ్రీలక్ష్మీనగర్‌లో ప్రజలు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. కాలనీలో దశాబ్దకాలంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇటీవల కాల నీలో రెండో లైను, అడ్డరోడ్లు ప్రాంతాల్లో కాల్వలు నిర్మించారు. రహదారికి కూడా అంచనాలు పూర్తయ్యాయి. కాల్వలు పూర్తి చేశారు... సీసీ రోడ్లు వేస్తారని కాలనీవాసులు ఆనందం

సైడు కాల్వలు నిర్మించి వదిలేసిన రోడ్డు

రాళ్ళు, గుంతలతో శ్రీ లక్ష్మీనగర్ రోడ్డు

వ్యక్తం చేశారు. అయినప్పటికీ కాల్వలు మాత్రం నిర్మించిన అధికారు లు సీసీ రోడ్ల నిర్మాణాలను మాత్రం వదిలేశారు. ఏడాది కావస్తోన్నా రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం ప్రదర్శించటంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు రాళ్ల రోడ్లలో నడవలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. ఇక వీధికుక్కల బెడద కూడా వేధిస్తోందని, రాత్రి సమయాల్లో ఎటు నుంచి కుక్కలు వచ్చి వెంటపడతాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏటా పన్ను ల రూపంలో పెద్దఎత్తున వసూలు చేస్తున్న అధికార యంత్రాంగం కనీస మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం చూపటం ఏమిటని స్థాని కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

జగన్ చేతబడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

● పిల్లి మాణిక్యరావు

గుంటూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): జగన్ పత్రిక జర్నలిస్టులతో కనికట్టు మాటలు రాయించుకుని తన అశుద్ధ నోటితో చేతబడి తంత్రాలు చదివే జగన్ చేతబడి నుంచి రాష్ట్రాన్ని ప్రజలు కాపాడుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. ఆ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చెరువులు, నదులు, ఇసుక వంటి సహజ వనరులను దోచుకుని సొమ్ముచేసుకునే పెద్ద నేరగాడు జగన్ అని ఆయన విమర్శించారు. నిత్యావసర ధరలను నాలుగు రెట్లు పెంచి కల్తీ మద్యం అమ్మి పేదల నుంచి కోట్లు దండుకుంటున్న జగనే పెద్ద రక్తం పీల్చే విష జలగలాంటి వాడన్నారు. జగన్‌రెడ్డి మీటింగులన్నీ ప్రతిపక్షాలను, చంద్రబాబును తిట్టడానికే తప్ప, ఆయా నియోజకవర్గాలకు కూడా ఆయన ఒక పైసా కేటాయించ లేని దద్దమ్మ జగన్ అని తేల్చిచెప్పారు. జగన్‌పై బీజేపీ నేతలు దుమ్మెత్తి పోస్తుంటే వారిని ఖండించే ధైర్యం కూడా లేని పిరికివాడు జగన్ అని ఎద్దేవా చేశారు.

కరెంటు చార్జీల బాదుడుపై 15న ప్రజాబ్యాలెట్

● టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ నసీర్

ప్రజాబ్యాలెట్ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న నసీర్, నియోజకవర్గ టీడీపీ నేతలు

గుంటూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): కరెంటు చార్జీల పెంపును నిరసి స్తూ ఈనెల 15న తూర్పు నియోజకవర్గంలో ప్రజాబ్యాలెట్ నిర్వహించను న్నామని టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ నసీర్ తెలిపారు. ప్రజాబ్యాలట్‌కు సంబంధించి ఫ్లెక్సీ, పోస్టర్‌ను మంగళవారం తన కార్యాల యంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 48 కస్టర్ల యూనిట్లలో ప్రజా బ్యాలెట్ నిర్వహించను న్నామని, కరెంటు చార్జీలతో బాధలు పడుతున్న ప్రతి ఒక్కరూ తమ అభి ప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

దళిత విద్యార్థి మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

● బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అంబేడ్కర్

గుంటూరు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎన్‌జీవో కాలనీకి సమీపంలో దళిత విద్యార్థికి మృతికి కారణమైన ప్రైవేటు పాఠశాల గుర్తింపుని రద్దు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దారా అంబేడ్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జేసీ రాజకుమారికి వినతిపత్రం సమర్పించారు. దళిత విద్యార్థి లారెన్స్ మృతికి కారణమైన పాఠశాల యాజమాన్యానికి పత్తాసుగా జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం నివేదిక సమర్పించడం దారుణమన్నారు. ఈ నేపథ్యం లో పాఠశాల యాజమాన్యంతో పాటు డీఈవో కార్యాలయం అధికారుల పైనా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గుంటూరు ఈస్టు కో కన్వీనర్ వనమా నరేంద్ర, యువ మోర్చా నాయకుడు అనీల్, డేవిడ్ రాజు, కొరివి నాగరాజు, చొక్కా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాలకు బీసీ రక్షణ చట్టం ఒక ఆయుధం

● మద్దిరాల గంగాధర్

గుంటూరు, జూన్ 13 (ఆంధ్ర జ్యోతి): బలహీనవర్గాలకు చం ద్రబాబు హామీ ఇచ్చిన బీసీ రక్షణ చట్టం ఒక ఆయుధమని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నాలుగేళ్ల పాలనలో బీసీలు నిత్యం దాడు లు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను అణచివేయడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన సాగు తోందన్నారు. బీసీల చిరకాల కోరికైన ఈ చట్టం ఏర్పాటు చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. బీసీలను అన్నివిధాలా అణచివేసిన వైసీపీ ప్రభుత్వాన్ని సమాధి చేసి, బీసీలకు అండగా నిలిచే టీడీపీని గెలిపించుకోవడం కోసం బీసీ లు కృషి చేయాలని ఆయన కోరారు.

ఏపీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా శ్రీనివాసులు

● రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

గుంటూరు(కార్పొరేషన్), జూన్ 13 : ఆంధ్ర ప్రదేశ్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా ఏపీ ఎక్సైజ్ శాఖలో డిప్యూటీ కమిషనర్‌గా పని చేస్తున్న డాక్టర్ కే శ్రీనివాసులును నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. మంగళవారం ఈ మే రకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రం లో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవా లని కోరారు. జాతీయ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని ఓ బీసీలకు వ ర్తింపజేసేం దుకు కేంద్ర ప్రభుత్వం విధానా నిర్ణ

ఆర్ కృష్ణయ్య నుంచి నియామకపత్రం అందుకుంటున్న డాక్టర్ శ్రీనివాసులు

యాన్ని వెల్లడి చేయాలని తెలిపారు. సమావేశంలో ఓబీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, ఏపీ ఓబీసీ ఉద్యోగుల సంక్షే మ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు, పలువురు బీసీ నాయకులు ఎన్‌వెంకటేష్, జిల్లిపల్లి అంజి, వేముల రామకృష్ణ, గోవిందు, బాలాజీ సింగ్, భూపేష్ సాగర్, వెంకటరమణ, అరుణకుమారి, ఉమామ హేశ్వరరావు, బి.శిరీష, అనుపమ, సుబ్ర హ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు

గుంటూరు(తూర్పు), జూన్ 13: విద్యాసంస్థలు పునఃప్రారంభమయి న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ అధ్వర్యంలో స్కూల్, కాలేజి బస్సులపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 10 కేసులు నమోదు చేసినట్టు డీటీసీ కరీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఇందులో భాగంగా ఫిట్‌నెస్ లేని బస్సులపై 4, డ్రైవింగ్ లైసెన్స్ డ్రైవరుకు అనుభవం, పొల్యూషన్, డ్రైవరు వివరాలు, బస్సులో ప్రాథ మిక చికిత్స కిట్టు లేక పోవడం వంటి కారణాలతో కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని పత్రా లతోపాటు, తప్పనిసరిగా ఫిట్ నెస్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. స్కూల్, కాలేజీ బస్సులపై జిల్లా వ్యాప్తంగా నిరంతం తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో డెంటల్ విద్యార్థి మృతి

● మరో విద్యార్థికి గాయాలు

గుంటూరు, జూన్ 13: నగర శివారు పొత్తూరు సమీపంలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై మంగళవారం జరిగిన రోడ్డు ప్ర మాదంలో డెంటల్ విద్యార్థి సిద్దార్థ(22) మృతి చెందాడు. కృష్ణసాయి అనే మరో విద్యార్థి తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. నల్లపాడు పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చిలక లూరిపేట వైపు నుంచి గుంటూరు వైపు వస్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం, ఆటో ఢీ కొనడంతో విశాఖపట్నంకు చెంది న డెంటల్ విద్యార్థి సిద్దార్థ (22) అక్కడికక్కడే మృతి చెందగా మరో విద్యార్థి కృష్ణసాయి గాయపడ్డాడు. సంఘటనలో మృతి చెందిన సిద్దార్థ కేర్ దంత వైద్య కళాశాలలో బీడీఎస్ చివరి సంవత్సరం చదు వుతున్నాడు. కృష్ణ సాయి అనే విద్యార్థి గాయాలతో బయటపడ్డాడు. విషయం తెలిసిన వెంటనే నల్లపాడు స్టేషన్ సీఐ బత్తుల శ్రీనివాస రావు, ఎస్ఐ సత్యనారాయణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించా రు. రుద్ర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తమ వాహనంలో మృత దేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

● డిప్యూటీ మేయర్ వజ్రబాబు

గుంటూరు, జూన్ 13: విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాలను నిర్దే శించుకొని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని డిప్యూటీ మేయర్ వజ్రబాబు అన్నారు. 51వ డివిజన్ లూర్దు హైస్కూల్లో విద్యార్థులకు విద్యాకానుక కిట్లను డైమండ్‌బాబు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే కుమార్తె షేక్ నూరిఫాతిమాలు పంపిణీ చేశారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రు!! 99854 11213 | 99854 01877
99854 11225 | 99854 04047
99854 01614

17, 18 తేదీల్లో రాష్ట్ర స్థాయి ఓపెన్ టెన్నిస్ పోటీలు

గుంటూరు(తూర్పు), జూన్ 13: ఎక్స్‌ట్రీమ్ టెన్నిస్ సెంటర్, గుంటూరు ఆధ్వర్యంలో ఈనెల 17, 18వ తేదీల్లో స్థానిక గోరంట్లలోని ఎక్స్‌ట్రీమ్ టెన్నిస్ సెంటర్లో అండర్-12 విభాగంలో బాల, బాలికల అంశంలో రాష్ట్రస్థాయి ఓపెన్ టెన్నిస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ నిర్వాహక కార్య దర్శి జి.కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ ఎంట్రీలను 16వ తేదీలోపు వాట్సప్ నెంబరు 78426 29471కు పంపాలను సూచించారు.

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బేరం క్యూ పార్క్,జనరల్4/1,TTC, థానేబేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము **తేది. 21.06.2023** నాడు వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
KRTPDPJ2212200001	ABDUL AZEEZ GOUSE	PRNPMPJ2209260001	SHUKUR SHAIK
KRTPDPJ2212210001	SANTA RAJU MERUGUMALLI	PRNPMPJ2212300001	BRAHMAIAH
MANGLPJ2203160003	RAVI KUMAR CHILUVURU	PRNPMPJ2212270013	BETHAM PREMA RAJU
PRNPMPJ2212190003	MARIYAMMA	PRNPMPJ2209010010	ALA SUSEELA
PRNPMPJ2212010006	SHAIK JAKIR HUSSEN	PRNPMPJ2209150010	KUVVARAPU PRABHU DASU
PRNPMPJ2212230005	UPPU VENKANNA	PRNPMPJ2212270012	BETHAM PREMA RAJU
PRNPMPJ2212120012	HUSSAIN SHAIK	PRNPMPJ2212140007	UNDAVALLI ASHOK KUMAR
PRNPMPJ2212130014	CHEJETI NAGI REDDY	PRNPMPJ2203210004	HUSSEN SHAIK
PRNPMPJ2212270014	SHAIK VALI	TENALPJ2212260001	NAGA BHUSHANAM KESANI

క్రింద ఉదహరించిన చిరునామా వద్ద వేలం వేయడం జరుగుతుంది: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్,నాల్గవ అంతస్తు,శ్రీరామ్ ఎన్‌క్లేవ్,అన్నపూర్ణనగర్,ఐదవ లైన్,ఇన్నర్ రింగ్ రోడ్,నారాయణ కాలేజ్ ఎదురుగా,గోరంట్ల, గుంటూరు జిల్లా . వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజి స్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ జి.వెంకటేశ్వర్లు** ను సంప్రదించ వచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబందించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 13.06.2023 **అధీకృత అధికారి,**
స్థలం: గుంటూరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.**



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఎసిపిసి, గుంటూరు, 26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ యశోద కృష్ణా రావు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.70930 53666; ఆస్తి తనిఖీ కొరకు : 96032 88555.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తిని **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా** దిగువ సంతకందారు **తేది. 11.10.2022న స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ ఆస్తుల ఇ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి** పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: శ్రీ చింతా కృష్ణ చైతన్య, తండ్రి : వెంకట సాంబశివ గుప్త, ఫ్లాట్ నెం.501, గౌరి ఎన్‌క్లేవ్, ఐపిడి కాలనీ, సంగడిగుంట, పొన్నూరు రోడ్డు, గుంటూరు - 522003. **డిమాండ్ నోటీసు తేది: 28-07-2022**

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.12-06-2023 నాటికి **రూ.34,91,746/-** + కంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు :

శ్రీ చింతా కృష్ణ చైతన్య, తండ్రి: వెంకట సాంబశివ గుప్త గారికి చెందిన ఆస్తి:

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు మున్సిపల్ పాత వార్డు నెం.14, బ్లాక్ నెం.8, టి.ఎస్.నెం.534, ఎ.0.49 సెంట్లు, దీనిలో 994 చ.గజాలు, దీనిలో 894 చ.గజాల స్థలం మరియు అందు నిర్మించిన సమీప డోర్ నెం.19-16-85తో గల "గౌరి ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్. **హద్దులు: తూర్పు:** సలీమ్ అహ్మద్ కిద్వాయ్ గారికి చెందిన ఆస్తి - 111'-9", **దక్షిణం :** హక్కుదారు నెం.1 యొక్క మిగిలిన స్థలం - 73'-4", **పడమర:** మాధుం సురేంద్రబాబు గారి ఆస్తి - 107'-9", **ఉత్తరం:** 30 అ.ల వెడల్పు రోడ్డు - 73'-4.1/2".

ఈ హద్దులలో 894 చ.గజాలు లేదా 747.50 చ.మీ.ల స్థలం, దీనిలో

షెడ్యూల్-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తిలోని 44.7 చ.గజాలు లేదా 37.37 చ.మీ.ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు **"గౌరి ఎన్‌క్లేవ్",** నాల్గవ అంతస్తులోని 1050 చ.అ.ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాతో సహా) పైన తెలిపిన వాటా స్థలం అన్ని ఎమినిటీస్ మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులు, ఈజీమెంట్స్ హక్కులు, సదుపాయాలు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్‌పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.501. **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై.

(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5652/16, తేది.06-06-2016 ప్రకారం)

రిజర్వు ధర : రూ.27,42,000/- **ధరావత్తు : రూ.2,74,200/-** **బిడ్ పెంపుదల : రూ.10,000/-**

ఇ-వేలం తేదీ : 15-07-2023 **సమయం : ఉ॥ 11.00 గంటల నుండి మ॥ 12.00 గంటల వరకు**

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:14-06-2023 నుండి 14-07-2023 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

**ధరావత్తు చెల్ల